జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యం

- పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు
- ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం అవసరం
- ఎమ్మెల్యే నవాజ్‌బాషా


సంక్షేమ పథకాల డిజిటల్‌బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ, అవినీతిరహిత పాలన కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. ఇటువంటి సుపరిపాలన కోసం రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని నిమ్మనపల్లె మండలం తవళం, మదనపల్లె మండలం కొత్తపల్లె-2 గ్రామసచివాలయాలు, మున్సిపాలిటీలోని సుభాష్‌రోడ్డు సచివాలయం, రామారావుకాలనీ ముజీబ్‌నగర్ వార్డు సచివాలయాల పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల్లో లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల రూపంలో ఇంతవరకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన ఆర్థికసహాయాన్ని వివరిస్తూ ఏర్పాటుచేసిన డిజిటల్‌బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే వివరించే బుక్‌లెట్లను ఆవిష్కరించారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన వైఎస్సార్ సీపీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ 30 ఏళ్ల రాజకీయ అనుభవం, 14 ఏళ్లు ముఖ్యమంత్రిని అని గొప్పలు చెప్పుకునే చంద్రబాబుకి ఒక్కరోజైనా పేదవాడి సంక్షేమానికి జగనన్నలా పనిచేయాలన్న ఆలోచన రాకపోవడం బాధాకరమన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా, అసత్యాలు ప్రచారం చేసినా, ప్రజలు నమ్మే స్థితిలో లేరని, 2024 ఎన్నికల్లో జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు భాను, పాల్‌చంద్రశేఖర్, రాజేష్, రేణుక, రామిశెట్టిశివయ్య, పసుపురవి, గుండ్లూరురఫీ, ఆంజనేయులు, ఇస్మాయిల్, మండల కన్వీనర్లు దండుకరుణాకర్‌రెడ్డి, సదాశివరెడ్డి, ఎంపీపీ నరసింహులు, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు పోతబోలునాగరాజ, మునిశేఖర్, బావాజీ, రామ్మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, గంగాధర, గోపాలకృష్ణ, శంకర, రవి, రమేష్ పాల్గొన్నారు.

జగన్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం

కలికిరి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ అన్నారు. మంగళవారం కలికిరి-1 గ్రామ సచివాలయం పరిధిలోని వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలిచాయన్నారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్‌రెడ్డి, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, ఎంపీడీఓ గంగయ్య, ఈఓ ఉదయ్‌కుమార్, జేసీఎస్ మండల కన్వీనర్ రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

జగనన్న వ్యక్తి కాదు ఒక శక్తి

రామసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఒక వ్యక్తికాదని అతను ఒక శక్తిని జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా పెద్దకురప్పల్లె పంచాయతీ మట్లవారిపల్లెలో సర్పంచ్ రెడ్డెప్పనాయుడు అధ్యక్షతన పల్లెపోదం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కుసుమకుమారి , మండల కన్వీనర్ నంద, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు కృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ రమణారెడ్డి, గంగాధర్‌నాయుడులు మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఆదర్శంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉదయ్‌శంకర్‌రెడ్డి, ఆదినారాయణ, ఉపసర్పంచ్ దొరబాబు, నాయకులు కృష్ణప్ప, గెవన్న, ప్రకాష్, రాదా, రమణప్ప, ఆర్‌బీకె చైర్మన్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కలకడలో..

కలకడ : ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడవాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని ఎంపీపీ శ్రీదేవి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కె.బాటవారిపల్లె పంచాయతీలో ఆంధ్రపదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలను, ఆర్థిక అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో కోన సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, హరినాథరెడ్డి, క్రిష్టారెడ్డి, ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ: మండలంలోని అమిలేపల్లె సచివాలయం పరిధిలోని అమిలెపల్లె, మర్రిమాకులపల్లె గ్రామాలకు ఇప్పటివరకు 4842 మందికి గానూ రూ.15,04,81,028 సంక్షేమ లబ్ధి అందించిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని జెడ్పీటీసీ సమీన్ ముక్తియార్ అన్నారు. మంగళవారం మండలంలోని అమిలేపల్లెలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఎంత మేరకు నిధులు ఇచ్చారో డిజిటల్ బ్యానర్ ద్వారా ప్రదర్శించారు. సోషియయల్ వెల్ఫేర్ అసిస్టెంటర్ రమణ ఏఏ ప్రభుత్వ పథకం ద్వారా ఆయా గ్రామాలకు ఎంతమేరకు నిధులు ఇచ్చారో చదివి వినిపించారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ నాగేంద్ర, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, ఈవోపీఆర్‌డీ బ్రహ్మానందరెడ్డి, సర్పంచ్‌లు జగన్మోహన్, మస్తాన్‌రెడ్డి, ఉపసర్పంచ్ కిరణ్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రమీల పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

మదనపల్లె సిటీ: మదనపల్లె మండం బసినికొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను మంగళవారం సాయంత్రం సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసులో కొత్తగా ఉద్యోగంలో చేరిన ఏఎస్ఓ (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీస్)లు అంకుర్‌ధరియా, తేజుప్రకాష్, ఇందిరాదూబే, మన్‌మిట్‌సింగ్, మనోకుమార్‌రాఘవ్,అనురాగ జస్వాల్ పరిశీలించారు. వీరు శిక్షణా కార్యక్రమంలో భాగంగా మదనపల్లెకు వచ్చారు. పాఠశాల విద్యార్థులను అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద,ఐఎఫ్‌సి ప్యానల్ బోర్డులు,బైజూస్ ట్యాబ్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు.దీంతో పాటు వెంకప్పకోట వద్దనున్న సంపద తయారీ కేంద్రం, బొమ్మనచెరువులోని ఆర్‌బీకె కేంద్రంను పరిశీలించారు. వీరి వెంట ఎంఈఓ రాజగోపాల్, ఈఓఆర్డీ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా జగన్ పాలన

వాల్మీకిపురం: దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునేలా.. విప్లవాత్మక నిర్ణయాలతో అన్ని వర్గాలకు మేలు జరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సువర్ణపాలన అందిస్తున్నారని జడ్పీటీసీ నిర్మల, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు అన్నారు. మంగళవారం మండలంలోని జర్రావారిపల్లిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయం, సంక్షేమాభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నీళ్ళభాస్కర్, మునిభాస్కర్, రాయుడు, చలపతి, ఆనంద, చంద్రశేఖర్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు స్కూల్ గేమ్స్ అండర్ 19 బాలుర జట్టు ఎంపిక

వాల్మీకిపురం: స్థానిక జీవీఎస్‌సీఎస్ క్రికెట్ మైదానంలో బుధవారం స్కూల్ గేమ్స్ అండర్ 19 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక నిర్వహించనున్నట్లు స్కూల్ గేమ్స్ కార్యదర్శి జయరామయ్య తెలిపారు. క్రీడాకారులు ఇంటర్ చదువుతూ ఉండాలని, సెలక్షన్స్‌కు వచ్చే అభ్యర్థులు తమ వెంట స్టడీ సర్టిఫికెట్, 10వ తరగతి మార్కుల జాబితా, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు తెచ్చుకోవాలన్నారు. స్కూల్ అకడమిక్ మానిటరింగ్ ఆఫ్‌లో పేరు నమోదు చేసుకొని ఉండాలని, ఎంపికకు వచ్చే అభ్యర్థులు తెల్లటి దుస్తులు, క్రికెట్ కిట్ తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8317558306 సంప్రదించాలని కోరారు.

సారా విక్రేత అరెస్ట్

నిమ్మనపల్లె : అక్రమంగా సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మంగళవారం రెడ్డివారిపల్లె పంచాయతీ బాలేవాండ్లపల్లె సమీపంలో నాటుసారా విక్రయిస్తున్న గంగాధర (35)ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అతడి వద్ద నుంచి 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

కంటి వైద్యశిబిరానికి స్పందన

మదనపల్లె : పట్టణంలోని బెంగళూరురోడ్డు ఇండియన్ యూనియన్ క్లబ్‌లో డాక్టర్ అగర్వాల్స్, దృష్టి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. మందులను పంపిణీ చేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఆస్పత్రికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో ఐయూసీ క్లబ్ అధ్యక్షులు రాటకొండ బాబురెడ్డి, కార్యదర్శి రెడ్డిసుబ్రహ్మణ్యం, గౌరవఅధ్యక్షులు మధుసూధనరెడ్డి, ఉపాధ్యక్షులు మార్పూరిసుధాకర్‌నాయుడు, డాక్టర్.ఎస్.వంశీధర్‌రెడ్డి, మేనేజర్ జగదీష్‌బాబు, మార్కెటింగ్ మేనేజర్ ఇమ్మానుయేల్‌రాజ్, జి.రాజశేఖర్ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా కృష్ణమూర్తి

రామసముద్రం: భారతీయ జనతపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా రామసముద్రం మండలం చెంబకూరుకు చెందిన కృష్ణమూర్తిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణమూర్తి గత కొంత కాలంగా పార్టీకి సేవలు అందించి , పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు. పార్టీకి అతను చేసిన సేవలు గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు.

బీజేపీ జిల్లా కార్యదర్శిగా బాలసుబ్రహ్మణ్యం

మదనపల్లె : బీజేపీ జిల్లా కార్యదర్శిగా మదనపల్లె మండలానికి చెందిన ఓ.బాలసుబ్రహ్మణ్యం యాదవ్‌ను జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ నియమించారు. గతంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మదనపల్లె రూరల్ మండల అధ్యక్షుడిగా పనిచేసిన బాలసుబ్రహ్మణ్యం యాదవ్‌ను జిల్లా కార్యదర్శి పదవిలో నియమించడంపై స్థానిక బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఉర్దూ భాషాభివృద్ధే లక్ష్యం

మదనపల్లె సిటీ: ఉర్దూ భాషాభివృద్ధే లక్ష్యంగా పని చేసిన ఉర్దూ ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి పురస్కారాలు లభించడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌కలీం అన్నారు. మంగళవారం స్థానిక మార్పూరివీధిలోని ఉర్దూ అకాడమీ కంప్యూటర్ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకున్న ఉర్దూ విశ్రాంత ఉపాధ్యాయులు బాబాఫక్రుద్దీన్, పఠాన్ మహమ్మద్‌ఖాన్, సయ్యద్‌హాషింలను ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాతృభాషల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముబీనా, ఉర్దూ అకాడమీ సిబ్బంది షరీఫ్, ఖాజాహుస్సేన్, ముబారక్‌బాషా, బావాజాన్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా బీమాను సద్వినియోగం చేసుకోండి

పెద్దతిప్పసముద్రం: గ్రామీణ తపాలా బీమా సౌకర్యాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీటీఎం సబ్ పోస్ట్ మాస్టర్ రావూరి రెడ్డిశేఖర్ సూచించారు. ప్రజల సౌకర్యార్థం ఆయన తపాలా బీమా గురించి కలిగే ప్రయోజనాలపై ముద్రించిన కర పత్రాలను ప్రజలకు అందించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం వారిచే తపాలా వారు నిర్వహిస్తున్న ఈ బీమాపై ఎస్‌పీఎం ప్రజలకు క్షుణంగా వివరించారు.

అంతర్జాతీయ త్రోబాల్ పోటీలకు ఎంపిక

మదనపల్లె : ఉత్తరప్రదేశ్‌లోని బిజనూర్‌లో జరిగిన జాతీయస్థాయి త్రోబాల్ టోర్నమెంట్‌లో ఏపీ జట్టు తరపున పాల్గొని ప్రతిభ కనపరిచిన తమ విద్యార్థి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్.ఆర్.గురుప్రసాద్ తెలిపారు. మంగళవారం కళాశాలలో అంతర్జాతీయ త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి పురుషోత్తంకు అభినందనలు తెలిపారు. జాతీయస్థాయి త్రోబాల్ టోర్నమెంట్ పోటీల్లో చక్కటి ప్రతిభ కనపరచడంతో సెలెక్టర్లు అంతర్జాతీయ త్రోబాల్ పోటీలకు ఎంపిక చేశారన్నారు. దీంతో త్వరలో దుబాయ్‌లో జరిగే అంతర్జాతీయ త్రోబాల్ పోటీల్లో భారతదేశం తరపున పురుషోత్తం పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి, పీడీ శరత్‌నాయక్ పాల్గొన్నారు.

నేటి పిల్లలే రేపటి నవభారత నిర్మాతలు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

వాల్మీకిపురం: నేటి పిల్లలే రేపటి నవభారత నిర్మాతలని మండలంలోని చింతపర్తి ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం సలీంఖాన్ అన్నారు. మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని కోనేటివీధి మెయిన్ పాఠశాల, స్థానిక గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇర్షాద్ బేగం, రిజ్వానా బేగం తదితరులు పాల్గొన్నారు.

పీలేరు : నేటి పిల్లలే రేపటి తరానికి దిక్సూచి కావాలని వక్తలు అనారు. మంగళవారం పీలేరు పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పిల్లలు గాంధీ, నెహ్రూ మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

కలకడ : నేటి బాలలే-రేపటి పౌరులు అని చాచా నెహ్రూ చెప్పిన మాటలు నేడు నిజమవుతున్నాయని గ్రంథాయల అధికారి అమరనాథ్, ఆదర్శ పాఠశాల చైర్మన్ కెఎస్ మస్తాన్‌లు అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.

తంబళ్లపల్లె: మండలంలోని అన్ని పాఠశాలల్లో మంగళవారం నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రంథాలయంలో టీచర్ రెడ్డెప్పరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రంథాలయ అధికారి జిలానీ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. స్థానిక ఎంపీపీ పాఠశాలలో ఎంఈవో నాగసుబ్బరాయుడు నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు.

ములకలచెరువు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంఈఓ వెంకటరమణ చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

పారదర్శక పాలన సీఎం జగన్‌కే సాధ్యం

- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

వాల్మీకిపురం: రాష్ట్రంలో పారదర్శకమైన పరిపాలన అందించడం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం వాల్మీకిపురం పంచాయతీ ఓబులంపల్లి, నల్లంవాండ్లపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడంలో వలంటీర్లు ముఖ్య భూమిక పోషిస్తున్నారన్నారు. అన్ని వర్గాల వారికి మంచి చేస్తూ వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందరి గుండెల్లో కొలువై ఉన్నారన్నారు. ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, సర్పంచ్ గంగులమ్మ, ఈవో ఉదయ్ కుమార్, నాయకులు రామనారాయణ రెడ్డి, పెద్ద రెడ్డెప్ప, చిన్న రెడ్డెప్ప రెడ్డి, మేఘనాథ రెడ్డి, మదనమోహన్ రెడ్డి, గోపాల్, శ్రీకాంత్, చింతల శివానంద రెడ్డి, నీళ్లభాస్కర్, కేశవ రెడ్డి, శ్రీధర్‌రాయల్, అబ్దుల్‌కలీమ్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మదనపల్లె : రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నవాజ్ బాషా అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని సీటీఎం-1 సచివాలయ పరిధిలో మంగళవారం పర్యటించిన ఎమ్మెల్యేకు ప్రజలు సాదరస్వాగతం పలికారు. సర్పంచ్ ఆనందపార్థసారధి, ఎంపీపీ రెడ్డెమ్మ, వెలుగు చంద్రతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ప్రభుత్వం ద్వారా ప్రజలకు కలిగిన మేలును వివరించారు. స్థానిక సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. ప్రభుత్వ పథకాల మంజూరులో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది సక్రమంగా సేవలు అందిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజలు ప్రస్తావించిన చిన్న చిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యమే లక్ష్యంగా గ్రామసచివాలయ వ్యవస్థను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, ఆర్‌బీకే చైర్మన్ శివారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ పొగాకుపీరప్రతాప్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు పరిహారం

వాల్మీకిపురం: ఎన్‌హెచ్ రహదారి అవసరం నిమిత్తం భూములు కోల్పోయిన రైతులకు మంచిగానే పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. మంగళవారం మండలంలోని విఠలం వద్ద ఎన్‌హెచ్ అవసరాల నిమిత్తం దాదాపు 3.5 ఎకరాల భూమిని సేకరించి పార్కింగ్, తదితర నిర్మాణాలను చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూమి కోల్పోయే యజమానులతో కలెక్టర్ సమావేశమయ్యారు. అయితే రైతులు భూములను ఇవ్వడానికి అంగీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఫిరోజ్ ఖాన్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులపై అసంతృప్తి

కలకడ : ఓటరు జాబితాలో తప్పులపై నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో వృద్ధులు ముగ్గురు మృతి చెందితే 30 మంది వ్యక్తులు మృతి చెందినట్లు ఓటర్ల జాబితా ప్రచురించడం దారుణమని సిగల్‌విండో అధ్యక్షుడు వెంకట్రమణరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ ప్రదీప్ అధ్యక్షతన నిర్వహించిన బీఎల్ఓ, అన్ని పార్టీల నాయకులు, బూత్‌లెవల్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ముడియంవారిపల్లె గ్రామంలో కేవలం ముగ్గురు వృద్ధులు మృతిచెందగా 30 మంది మృతి చెందినట్లు ఓటర్ల జాబితాలో ఉందని గుర్తు చేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురికి గాయాలు

మదనపల్లె : వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు గాయపడి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్నారు. బసినికొండకు చెందిన బాలకృష్ణ(40) ద్విచక్రవాహనంలో పట్టణంలోకి వెళుతుండగా, దిగువకమ్మపల్లె వద్ద మరో ద్విచక్రవాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. నిమ్మనపల్లె మండలం బాలేపల్లెకు చెందిన నరసింహులు కుమారుడు కార్తీక్(18), బాలేవాండ్లపల్లె గొల్లపల్లెకు చెందిన రెడ్డెప్ప(65) ఆటోలో నిమ్మనపల్లెకు బయలుదేరగా, గ్రామసమీపంలో ఆటో బోల్తా పడి ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. పట్టణంలోని దక్నీపేటకు చెందిన సైపుద్దీన్ భార్య సైదా నాజియా (28) కారులో బెంగళూరుకు వెళుతుండగా, చిప్పిలి వద్ద మరో కారు ఢీ కొనడంతో గాయపడింది. పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన సుధాకర్ భార్య ఎం.శైలజ(36) నడిచి వెళుతుండగా, కారు ఢీకొని వెళ్లిపోయింది. ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడింది.

పాముకాటుతో యువతికి అస్వస్థత

మదనపల్లె : పాముకాటుకు గురై ఓ యువతి తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన సోమవారం రాత్రి మదనపల్లెలో జరిగింది. రెడ్డీస్‌కాలనీ శివారులో నివాసం ఉంటున్న గంగులప్ప కుమార్తె ఉమా(23) చలిమంట వేసేందుకు చెత్త తీసుకువచ్చేందుకు ఇంటి సమీపంలోని గడ్డివామి వద్దకు వెళ్లగా అక్కడే ఉన్న పాము కాటేసింది. అస్వస్థతకు గురైన ఉమాను జిల్లా ఆస్పత్రికి తరలించారు.